## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం
ప్రతి అక్షరం జనం కోసం






JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 87 బుధవారం, జూన్ 26, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8 వెల: రూ.2




# రూ.693 కోట్ల ఎన్‌హెచ్‌ఎం బకాయిలు ఇవ్వండి: సీఎం రేవంత్

## కేంద్ర మంత్రి నడ్డాకు సీఎం రేవంత్‌రెడ్డి వినతి

న్యూఢిల్లీ: జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్‌హెచ్‌ఎం)లో భాగంగా కేంద్రం నుంచి తెలంగాణకు రావాల్సిన రూ.693.13 కోట్ల బకాయి లను వెంటనే విడుదల చేయాలని కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి జేపీ నడ్డాకు సీఎం రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. మంగళవారం ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఆయన కలిశారు. ఈ సందర్భంగా వైద్యారోగ్య రంగంపై తెలంగాణ ప్రభుత్వం చూపుతున్న శ్రద్ధ గురించి నడ్డాకు రేవంత్ వివరించారు. ఆయుష్మాన్ భారత్ నిబంధనలన్నీ ఈ ఏడాది జనవరి నుంచి అమలు చేస్తున్నట్లు వివరించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు 5,159 బస్తీ దవాఖానాలు (ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు) నిర్వహిస్తున్నామని చెప్పారు. కేంద్రం వాటా ఆలస్యంతో మేమే చెల్లిస్తున్నాం..: రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ పెడుతున్నందున కేంద్రం సహకరించాలని, ఎన్‌హెచ్‌ఎం బకాయిలు విడుదల చేయాలని నడ్డాను రేవంత్ కోరారు. 2023%-%24 ఆర్థిక సంవత్సరంలోని మూడు, నాలుగు త్రైమాసికాల కింద రూ. 323.73 కోట్లు పెండింగ్‌లో ఉన్నాయని.. 2024-25 మొదటి త్రైమాసిక గ్రాంట్ రూ. 138 కోట్లు మంజూరు చేయాల్సి ఉందన్నారు. ఆ మొత్తాన్ని వెంటనే విడుదల చేయాలని కేంద్ర మంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఎన్‌హెచ్‌ఎం కింద చేపట్టిన మౌలికవసతులు, నిర్వహణ కాంపోనెంట్ కింద 2023%-%2024 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రావల్సిన రూ. 231.40 కోట్లను తక్షణమే రీయింబర్స్ చేయాలని కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు. ఎన్‌హెచ్‌ఎంకు సంబంధించి కేంద్రం నుంచి రావల్సిన నిధులు ఆలస్యం కావడంతో అత్యవసర వైద్య సేవలకు అంతరాయం, సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రాష్ట్ర వాటాతోపాటు కేంద్రం వాటా మొత్తాన్ని 2023 అక్టోబర్ నుంచి తామే విడుదల చేస్తున్నామని నడ్డా దృష్టికి రేవంత్ రెడ్డి తీసుకెళ్లారు.

# 'జై సమ్మక్క.. జై తుల్జాభవాని.. జై భీం

### జై తెలంగాణతోపాటు వివిధ దేవతల పేరుతోప్రమాణం చేసిన ఎంపీలు

### తెలుగులో ప్రమాణం చేసిన తమిళ ఎంపీ గోపీనాథ్

### హాజరైన సీఎం రేవంత్, మంత్రులు



ఎంపీలుగా ప్రమాణం చేస్తున్న ఈటల రాజేందర్, రఘునందన్‌రావు, డీకే అరుణ, కొండా
మల్లు రవి బలరాం నాయక్ కడియం కావ్య చామల కిరణ్

న్యూఢిల్లీ: తెలంగాణ ఎంపీలు తమదైన శైలిలో లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేసి అందరినీ ఆకట్టుకున్నారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలకు 15 మంది తెలంగాణ ఎంపీలు ఒకరి తర్వాత ఒకరు హిందీ, ఇంగ్లిష్ తెలుగు, ఉర్దూ భాషల్లో ప్రమాణం చేశారు. పలువురు ఎంపీలు జై తెలంగాణతోపాటు జై సమ్మక్క, జై లక్ష్మీనరసింహ, జై భద్రకాళి, జై తుల్జాభవాని, జైభీం.. జై రాజ్యాంగం అంటూ ప్రమాణం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క లు లోక్‌సభకు హాజరై రాష్ట్ర ఎంపీల ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. తమిళనాడులోని కృష్ణగిరి ఎంపీ కె.గోపీనాథ్ తెలుగులోనే ప్రమాణం చేశారు.

**నగేష్‌తో మొదలు...**

ముందుగా ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్ హిందీలో ప్రమాణం చేశారు. అనంతరం గడ్డం వంశీకృష్ణ, ధర్మపురి అర్వింద్, మాధవనేని రఘునందన్‌రావు, ఆర్.రఘురాంరెడ్డిలు ఇంగ్లిష్‌లో ప్రమాణం చేయ గా, మిగతా ఎంపీలు సురేశ్ షెట్కార్, ఈటల రాజేందర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, డీకే అరుణ, డా.మల్లు రవి, కుందూరు రఘువీర్, చామల కిరణ్ కుమార్‌రెడ్డి, డా.కడియం కావ్య, పోరిక బలరాంనాయక్‌లు తెలుగులో, అసదుద్దీన్ ఒవైసీ ఉర్దూలో లోక్‌సభ సభ్యులుగా ప్రమాణం చేశారు. కాగా ప్రమాణ సమయంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ జై సమ్మక్క -సారలమ్మ అని, వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య జై భద్రకాళి అని, నాగర్‌కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి జైభీం అని, మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాంనాయక్ జై తుల్జాభవాని అంటూ ప్రమాణం ముగించారు.

# కేసీఆర్‌కు మరోసారి పవర్ కమిషన్ నోటీసులు



హైదరాబాద్ : మాజీ సీఎం కేసీఆర్‌కు పవర్ కమిషన్ మరోసారి నోటీసులు జారీ చేసింది. ఇప్పటి వరకు కమిషన్‌కు వచ్చిన సమాచారంపై అభిప్రాయం చెప్పాలని నోటీసులో పవర్ కమిషన్ పేర్కొంది. ఈ నెల 27 లోపు వివరణ ఇవ్వాలని ఆదేశించింది. కేసీఆర్‌తో పాటు జగదీష్ రెడ్డి, మరికొంత మందికి నోటీసులు పంపింది పవర్ కమిషన్. ఇప్పటికే యాదాద్రి,భద్రాద్రి విద్యుత్ కేంద్రాల నిర్మాణం, ఛత్తీస్‌గఢ్ నుంచి కరెంటు కొనుగోలు ఒప్పందం అంశాల్లో తీసుకున్ననిర్ణయాలపై మాజీ సీఎం కేసీఆర్‌కు జస్టిస్ ఎల్.నరసింహారెడ్డి కమిషన్ నోటీసులు జారీ చేసింది. ఈ నెల 15లోగా రాతపూర్వకంగా సమాధానాలు పంపాలని నిర్దేశించింది. దీనిపై కేసీఆర్ స్పందిస్తూ జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డికి కేసీఆర్ 12 పేజీల సుధీర్ఘ లేఖ రాశారు.ఎలక్ట్రి సిటీ యాక్ట్ 2003ను అనుసరిస్తూ, వీటన్నింటికీ అవసరమైన కేంద్ర ప్రభుత్వ సంస్థల, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల నుంచి అన్ని రకాల అనుమతులను పొంది ముందుకు సాగామని కేసీఆర్ లేఖలో పేర్కొన్నారు.అంతేకాదు గత ప్రభుత్వం సాధించిన విజయాల్ని తక్కువ చేసేందుకు ప్రభుత్వం విద్యుత్ అంశాలపై విచారణ కమిషన్ ఏర్పాటు చేసిందని దుయ్యబట్టారు. విచారణలో నిష్పాక్షికత ఎంత మాత్రం కనిపించడం లేదు. కమిషన్ ముందు హాజరై ఏం చెప్పినా ప్రయోజనం ఉండదు. విచారణ కమిషన్ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా వైదొలగాలని జస్టిస్ నరసింహారెడ్డి విజ్ఞప్తి చేశారు. దీనిపై అధికార కాంగ్రెస్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఆ వివాదం కొనసాగుతుండగానే.. మంగళవారం ఉదయం జస్టిస్ నరసింహారెడ్డి కమిషన్‌ను రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు.



# అసెంబ్లీ స్పీకర్ కు లేఖ రాసిన జగన్

ఏపీ అసెంబ్లీలో ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం జరిగిన తీరుపై మాజీ సీఎం జగన్ అభ్యంతరం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి, మంత్రుల తర్వాత తనకు ప్రమాణ స్వీకారం చేసే అవకాశం ఇవ్వడాన్ని ఆయన ఆక్షేపించారు. తమకు విపక్ష హోదా ఇవ్వరాదని ముందే నిర్ణయించుకున్నారా? అని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి, మంత్రుల తర్వాత తనతో ప్రమాణం చేయించడం అసెంబ్లీ నియమావళికి విరుద్ధమని పేర్కొన్నారు. ఈ మేరకు జగన్ ఏపీ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడికి లేఖ రాశారు. విపక్షంలో ఎక్కువ సీట్లు ఉన్నవారికే ప్రతిపక్ష హోదా ఇవ్వాలని చట్టంలో స్పష్టంగా పేర్కొన్నారని జగన్ తన లేఖలో పేర్కొన్నారు. అంతేతప్ప, ప్రతిపక్ష హోదా ఇవ్వాలంటే 10 శాతం సీట్లు ఉండాలని ఎక్కడా చెప్పలేదని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వంతో పాటు స్పీకర్ కూడా శత్రుభావంతో వ్యవహరిస్తున్నారని విమర్శించారు. చచ్చేదాకా కొట్టాలంటూ స్పీకర్ మాట్లాడిన వీడియోలు వైరల్ అవుతున్నాయని, ఇలాంటి పరిస్థితుల్లో అసెంబ్లీలో తాము గొంతు విప్పి మాట్లాడే పరిస్థితులు లేవని భావిస్తున్నామని జగన్ వెల్లడించారు. ప్రతిపక్ష హోదా ఉన్నప్పుడే సభా కార్యక్రమాల్లో పాల్గొనేందుకు చట్టబద్ధ భాగస్వామ్యం ఉంటుందని, ఈ నేపథ్యంలో తమ లేఖను పరిశీలించి ప్రతిపక్ష హోదాపై నిర్ణయం తీసుకోవాలని జగన్ స్పీకర్ అయ్యన్నపాత్రుడిని కోరారు.

# ఐదేళ్లలో కుప్పం ప్రజల రుణం తీర్చుకుంటా: సీఎం చంద్రబాబు



ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేడు సొంత నియోజక వర్గం కుప్పం విచ్చేశారు. ఈ సాయంత్రం కుప్పంలో ఏర్పా టు చేసిన భారీ బహిరంగ సభకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, కుప్పం నియోజకవర్గ ప్రజలకు పాదాభివందనం చేస్తున్నానని వెల్లడించారు. చాలా ఎన్నికల్లో తాను పోటీ చేశానని, ఎమ్మెల్యేగా ఎన్నికవడం ఇది తొమ్మిదవ సారి అని తెలిపారు. అందులో 8 పర్యాయాలు కుప్పం నుంచే ఎమ్మెల్యే అయ్యానని వివరించారు. ఇక్కడి ప్రజలు తనను తిరుగులేని మెజారిటీతో గెలిపించారని చంద్రబాబు సంతోషం వ్యక్తం చేశారు. కుప్పం వ్యవహారాలు చూస్తున్న ఎమ్మెల్సీ శ్రీకాంత్ కు, మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డికి, మండల పార్టీ నేతలకు అభినందనలు తెలుపుకుంటున్నట్టు వెల్లడించారు. "కుప్పం ప్రజల్లో నాపై ఒక విశ్వాసం ఉంది. నేను వచ్చినా, రాకపోయినా ఎన్నికల్లో మేం అండగా ఉంటామని కుప్పం ప్రజలు నిజాయతీని ప్రదర్శించారు. నాకు మళ్లీ జన్మంటూ ఉంటే కుప్పం బిడ్డగానే పుడతాను, మళ్లీ మీ సేవకే అంకితం అవుతాను. ఈసారి ఎన్నికల్లో మాకు 164 మంది ఎమ్మెల్యేలను గెలిపించారు. వైసీపీని చిత్తు చిత్తుగా ఓడించారు. వారిని 11 సీట్లకే పరిమితం చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా విర్రవీగితే ఇదే గతి పడుతుందని ప్రజలు నిరూపించారు. ఈ ఎన్నికల్లో చిత్తూరు పార్లమెంటు స్థానం పరిధిలో మొత్తం 7 అసెంబ్లీ స్థానాల్లో మాకు విజయాలు అందించారు. రాష్ట్రంలో 25 ఎంపీ స్థానాలు ఉంటే 21 చోట్ల గెలిపించారు. ఈ వైసీపీ ఒక అరాచక పార్టీ. అలాంటి పార్టీని ఇంటికి పంపడానికి టీడీపీ, జనసేన, బీజేపీ కలిసి కూటమిగా ఏర్పడ్డాం. ఎన్డీయేలో భాగస్వామ్యం అయ్యాం. ఈ ఎన్నికలు చారిత్రాత్మకం. ఈ ఎన్నికల్లో విజయం సాధించిన అనంతరం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును తిరగరాయబోతున్నాం. ఎప్పుడూ కూడా నా రాజకీయానికి కుప్పం ఒక ప్రయోగశాల. ఇక్కడ ప్రారంభించిన పథకాలను ఆ రోజు సమైక్యాంధ్రప్రదేశ్ లో, నవ్యాంధ్రప్రదేశ్ లో అమలు చేశాం. ఈసారి ఎన్నికల్లో చదువుకున్న యువతకు, మహిళలకు, బడుగు బలహీన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చాం. క్యాబినెట్ లో కూడా 17 మంది కొత్తవాళ్లకు మంత్రిగా అవకాశం ఇచ్చాం. ఏడుగురు మొదటిసారిగా ఎమ్మెల్యేగా గెలిస్తే, వాళ్లకు మంత్రి పదవులు ఇచ్చాం. కుప్పం నుంచే ప్రజాక్షేత్రంలో అడుగుపెడతాను. వెళ్లే ముందు మీ ఆశీస్సుల కోసం ఇవాళ ఇక్కడికి వచ్చాను. నేను మీకు రుణపడి ఉన్నాను. ఐదేళ్లలో మీ రుణం తీర్చుకుంటాను. కుప్పంను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాను. భగవంతుడు నాకు ఎంత శక్తి ఇస్తే అంతగా కుప్పంను అభివృద్ధి చేయడానికి ప్రయత్నిస్తాను. పేదరికం నిర్మూలనే నా జీవిత ధ్యేయం" అని చంద్రబాబు పేర్కొన్నారు.



# విపక్ష నేతగా రాహుల్ గాంధీని ఎన్నుకున్న ఇండియా కూటమి

సార్వత్రిక ఎన్నికల్లో రెండు చోట్ల విజయం సాధించిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ లోక్ సభలో కూటమి తరఫున విపక్ష నేతగా ఎన్నికయ్యారు. నేడు ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే నివాసంలో ఇండియా కూటమి భాగస్వామ్య పక్షాల ఫ్లోర్ లీడర్లు సమావేశమయ్యారు. వారందరూ లోక్ సభలో విపక్ష నేతగా రాహుల్ కు మద్దతు తెలిపారు. ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడించారు. కూటమిలోని భాగస్వామ్య పక్షాల నేతలందరూ లోక్ సభలో విపక్ష నేతగా రాహుల్ గాంధీని బలపరిచారని తెలిపారు. స్పీకర్ పదవి కోసం తీవ్రస్థాయిలో పోరాటం జరుగుతున్న నేపథ్యంలో, ఇండియా కూటమి నుంచి విపక్ష నేత ప్రకటన వెలువడింది. డిప్యూటీ స్పీకర్ పదవిని ఇండియా కూటమి అభ్యర్థికి ఇచ్చేందుకు ఎన్డీయే ససేమిరా అనడంతో, స్పీకర్ పదవికి ఎన్నిక జరపాల్సిందేనని ఇండియా కూటమి పట్టుబట్టడం తెలిసిందే. లోక్ సభ స్పీకర్ పదవికి ఎన్డీయే తరఫున ఓం బిర్లా బరిలో ఉండగా, కాంగ్రెస్ పార్టీ చివరి నిమిషంలో కేరళ ఎంపీ కె. సురేశ్ ను పోటీలోకి దించింది.




## హుస్నాబాద్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అధికారి ప్రతినిధుల నియామకం.

జనసముద్రం న్యూస్,హుస్నాబాద్ జూన్25:హుస్నాబాద్ నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి పార్టీ అధికార ప్రతినిధులుగా ఐలేని మల్లికార్జున్ రెడ్డి,మరియు సుద్దాల చంద్రయ్య గార్లను హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ గారు ఈ రోజు నియమించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతలను సక్రమంగా నిర్వహించడంతోపాటు భారత రాష్ట్ర సమితి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఐలేని మల్లికార్జున్ రెడ్డి సుద్దాల చంద్రయ్య గార్లు అన్నారు.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు సతీష్ కుమార్ గారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## రైతు రుణమాఫీ చేసిన ప్రభుత్వానికి హర్ష వ్యక్తం చేసిన రైతు రక్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఇంగే భాస్కర్



ఎల్కతుర్తి జూన్ 25 జన సముద్రం న్యూస్ హుస్నాబాద్ నియోజకవర్గం ఎల్కతుర్తి కేంద్రం లోని ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో హింగే భాస్కర్ మాట్లాడుతూ క్యాబినెట్ సమావేశంలో రైతులకు పంట రుణాలను రూ' 2 లక్షల రుణమాఫీ ప్రకటన చేసినందుకు సీఎం రేవంత్ రెడ్డి కి తెలంగాణ రైతు రక్షణ సమితి రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు గత కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలు మాటలకే పరిమితమై రైతులను నిలువు దోపిడీ చేసినట్లుగా వ్యవహరించ్చినారు రైతు భరోసా కూడా సావు సాగు చేసిన రైతుకు 10 ఎకరాల వరకు పరిమితి విధించి రైతు భరోసా కల్పించాలని రైతులు సాగు పనులు కొనసాగుతున్నాయి కావున వీలైనంత త్వరగా పెట్టుబడి సహాయం రైతుబంధు రైతుల ఖాతాలో జమ చేయాలని భాస్కర్ కోరారు చనిపోయినటువంటి రైతులు యొక్క నామిని ఖాతాలో రైతు భరోసా డబ్బులు పడలేదని పలు కారణాలతో రైతు కుటుంబాలు అగ్రికల్చర్ ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారు వీలైనంత త్వరగా రైతుబంధు రైతు బీమా సమస్యలను పరిష్కరించి రైతులను ఆ దుకోవాలని తెలిపారు




## డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యం:కమిషనర్ తరుణ్ జోషి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిని రాచకొండ పోలీస్ కమిషనర్ తరుణ్ జోషి సందర్శించారు.ఈ సందర్భంగా కమిషనర్ తరుణ్ జోషి మాట్లాడుతూ డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యమని అన్నారు.విద్యార్థులు డ్రగ్స్ మాయలో పడి జీవితాలను పాడుచేసుకోవద్దన్నారు.డ్రగ్స్ నిషేధంపై అవగాహన కలిగి ఉండాలన్నారు.



## ప్రజా ఆరోగ్యం పై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ : డీఎల్పిఓ సుధీర్ కుమార్.

జన సముద్రం న్యూస్, పినపాక, జూన్ 25.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండలం, బయ్యారం క్రాస్ రోడ్ లో నీరు నిల్వ ఉన్న ప్రదేశాలను గుర్తించి డ్రైనేజీలో నీరు నిలవకుండా ఉండేందుకు చర్యలు చేపట్టినట్లుగా డి ఎల్ పి ఓ సుధీర్ కుమార్ తెలియజేశారు.రెండో రోజు కొనసాగిన డ్రైనేజీ క్లీనింగ్ పనులను స్థానిక సీఐ కరుణాకర్ తో కలిసి పరిశీలించారు. సీజనల్ వ్యాధులు వ్యాపించకుండా జిల్లా కలెక్టర్ , డిపిఓ గ్రామపంచాయతీలలో నీరు నిలవకుండా చూడాలని ఆదేశాలు జారీ చేయడంతో అధికారులు ముందుగానే అప్రమత్తమయ్యారు. గత పది సంవత్సరాలుగా డ్రైనేజీలు క్లీనింగ్ లేకుండా తీవ్ర ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు గ్రామపంచాయతీ సెక్రటరీల సహకారంతో సిబ్బందిని వినియోగించుకొని డ్రైనేజీ క్లీనింగ్ పనులను చేపట్టారు. గతంలో రోడ్డు ప్రమాదాలు అనేకం క్రాస్ రోడ్ లో జరిగాయని తాను వచ్చిన సంవత్సర కాలంలో అనేక మంది నుంచి ఫిర్యాదులు రావడంతో 20 అడుగుల మేర రోడ్డు ఆక్రమిత విస్తరణ పనులు చేశామని, గతంలో కోట్ల రూపాయలతో డ్రైనేజీ నిర్మించిన అది నిరుపయోగంగా ఉండటంతో గమనించిన ఎంపీఓ వెంకటేశ్వరరావు డిపిఓ కు, డిఎల్పిఓ కు సమాచారం అందించారు. అధికారుల ఆదేశాల మేరకు డ్రైనేజీ పనులను చేపడుతున్నారు. ప్రజా ఆరోగ్యమే ముఖ్యమని ఎంపీఓ తెలియజేశారు. ఈ బయ్యారం క్రాస్ రోడ్లో గత పంచాయతీ పాలకులు విద్యుత్ దీపాలు సైతం ఏర్పాటు చేయలేదని ఆ సమస్యను కూడా త్వరలో తీరుస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీలు జైపాల్ రెడ్డి, చంద్రకుమార్, ఆదినారాయణ, సాంబశివరావు, కాంగ్రెస్ నాయకులు గంగిరెడ్డి వెంకటరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, వర్తక సంఘం అధ్యక్షులు సంతోష్, ఉపాధ్యక్షులు కీసర సుధాకర్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాసరెడ్డి, గ్రామ పంచాయతీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నాయకులు

### -ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ పై నిర్ణయం తీసుకొన్న సీఎం రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి రైతులపై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారు:చెరుకు అచ్చయ్య గౌడ్



యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం వెంకిర్యాల గ్రామంలో మంగళవారం రోజున కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ఆరే నరసింహ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన నాయకులు. ఏకకాలం లో 2 లక్షల రైతు రుణమాఫీ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చెరుకు అచ్చయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర క్యాబినెట్లో ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీ చేయడానికి నిర్ణయం తీసుకున్న రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది రైతులకి 9



సంవత్సరాల నుండి రైతుల బాధను తొలగించడం వలన రేవంత్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీకి రైతుల పై ఉన్న ప్రేమాభిమానాలను చాటుకున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి గండు వసంత బసవయ్య యాదవ్,సింగిల్ విండో డైరెక్టర్ చింతల శ్రీనివాస్ రెడ్డి,చెరుకు బాలరాజు గౌడ్,కూనోజ్ లక్ష్మీనారాయణ చారి,నకిర్త అశోక్,తలారి మల్లేష్, వట్టిపల్లి కుమార్,నాశబోయిన ప్రసాద్,గాయపక భాస్కర్,చెరుకు కుమార్,ఇటికాల నవీన్,చిలుగురాజ్ సతీష్,మహమ్మద్ రఫిక్,జవాజ్ మహంకాళి,మార్త కృష్ణ,నకిర్త బాలయ్య,ఉప్పల మల్లేష్,అరె సురేష్,చిలుగురాజ్ నాగేష్,కుంభం శేఖర్,కుంభం శ్రీకాంత్,జవాజ్ ప్రసాద్ పాల్గొన్నారు.

# భూతల స్వర్గం చేస్తారని ఆశిస్తే బూడిద కోసం పొట్లాడుకుంటున్నారోచ్

### ఫ్రమ్ బాణాల శ్యామ్ సుందర్ జర్నలిస్టు కమ్ లాయర్




జన సముద్రం న్యూస్ హుజురాబాద్ జూన్ 25://ప్రతినిధి సతీష్ పల్లె// కరీంనగర్ , హుజురాబాద్ ప్రాంతాల నేతలు ఈ ప్రాంతాన్ని భూతల స్వర్గంగా తీర్చిదిద్దుతారని ఆశిస్తే బూడిద కోసం పోట్లాడుకుంటున్నారని కరీంనగర్ ,హుజురాబాద్ ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు. బి ఆర్ ఎస్ ప్రభుత్వం కరీంనగర్ ను డల్లాస్ చేస్తానని , బంగారు తెలంగాణగా రాష్ట్రాన్ని మారుస్తానని ప్రగల్భాలు పలికి మోసం చేయడం పట్ల అధికారం కోల్పోయింది . ప్రస్తుతం కాంగ్రెస్ హయంలో అభివృద్ధి జరుగుతదని ఆశిస్తున్న తరుణంలో ఫ్లై యాష్ లో కుంభకోణం ఉందని హుజురాబాద్ ఏం ఎల్ ఏ కౌశిక్ రెడ్డి రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ ను విమర్శించడం , ఇసుక కుంభకోణం లో కౌశిక్ రెడ్డికి ముడుపులు ముట్టా యని కాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం సంచలనం సృష్టిస్తుంది.పొన్నం ప్రభాకర్ కరీంనగర్ నియోజక వర్గాన్ని వదిలి హుస్నాబాద్ నుండి పోటీ చేసి గెలిచారని . కౌశిక్ రెడ్డి మాత్రం ఓటమి పాలైతే శవ యాత్ర గెలిస్తే విజయ యాత్ర అంటే గెలుపొందారని కరీం నగర్ , హుజురాబాద్ ప్రజల టాక్. ప్రతిపక్ష పార్టీలో ఉన్న వాళ్ళు అసెంబ్లీకి వెళ్లి ప్రజల పక్షాన మాట్లాడాలని కాంగ్రెస్ హామీలు నెరవేర్చ కపోతే డిమాండ్ చేయాలని , అధికార పార్టీ నేతలు ఇచ్చిన హామీలు నెరవేర్చి ఇచ్చిన మాటను బూడిదలో పోషిన పన్నీరు చేయవద్దని, బూడిద కోసం పోట్లాడు కోవద్దని ప్రజలు కోరుకుంటున్నారు. కౌశిక్ రెడ్డి బి ఆర్ ఎస్ కు వీర విధేయుడిగా వాదన చేస్తున్న కౌశిక్ రెడ్డి సారు ఏ పార్టీ నుండి వచ్చా రో గుర్తుకు చేసుకోవాలి. ఇంతకీ మాజీ ముఖ్యమంత్రి కల్వ కుంట్ల చంద్రశేఖర్ రావు ఏ పార్టీ నుండి వచ్చి టీ ఆర్ ఎస్ పార్టీ అవిర్భవించాడో తెలుసుకోవాలి. రాజకీయ నాయకులకు, రాజకీయ పార్టీలకు స్థిరత్వం ఉండదు. నటించడం మా ని ప్రజలకు న్యాయం చేయాలి. వార్డు మెంబర్ పార్లమెంట్ మెంబర్ ను దూ షిస్తే పైకి వస్తానంటే ఇమేజ్ డ్యామేజ్ అవ్వడం ఖాయం . నాయకులు రాజకీయాన్ని ఫ్యాషన్ గా చూస్తున్నంత కాలం రాజకీయం ఇలానే ఉంటుందని విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు . ఇప్పటికైనా నాయకులు నటనలు, పోజులు మానీ ప్రజల కోసం పాటుపడితే ఎన్నికలప్పుడు అంత శ్రమ పడాల్సి ఉండదని నేతలు గుర్తుంచు కోవాలి...

# అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ - తెలంగాణ రాష్ట్ర పిలుపు మేరకు రేపు పాఠశాలలు బంద్

జనసముద్రం.ప్రతినిది పి శ్రీనివాస్.రేపు 26/6/2024 నాడు రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలల బంద్ కు పిలుపు నివ్వడం జరిగింది. ఆమనగల్లు ఏబీవీపీ నగర కార్యదర్శి పురుగుల శివ మాట్లాడుతూ రాష్ట్రలో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు లేక విద్యార్థుల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్లో ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని ప్రైవేట్ స్కూళ్లలో బుక్స్ యూనిఫార్మ్ అమ్మకాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం డిఈఓ ఎంఈఓ లను నియమించాలని మధ్యాహ్నం భోజనం అవకతవకలపై విచారణ జరపాలని మెగా డీఎస్సీ ద్వారా 24 వేల ఖాళీలను భర్తీ చేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళేందుకు బందుకు పిలుపునిచ్చినట్లు పరుగుల శివ డిమాండ్ చేశారు. .ప్రైవేటు, కార్పొరేట్, ఇంటర్నేషనల్ పాఠశాలల్లో అక్రమంగా లక్షలకు లక్షలు ఫీజులువసూలు చేస్తున్న యాజమాన్యాల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలి..ఫీజు నియంత్రణ చట్టం వెంటనే అమలు చేయాలి.. నిబంధనలకు వ్యతిరేకంగా ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో బుక్స్, యూనిఫామ్స్అమ్ముతున్న యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలి..ప్రభుత్వ గుర్తింపు మరియు నిబంధనలను పాటించని ప్రైవేటు పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి..ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలి. వెంటనే డిఇం, ఎమ్ఈవో. అధికారులను నియమించాలి.ప్రభుత్వ పాఠశాలల్లో పెడుతున్న మధ్యాహ్నభోజనం లో జరుగుతున్న అవకతవకల పైన విచారణజరిపి,నాణ్యతలేని ఆహారాన్ని అందిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలి మరియు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి. మెగా డీఎస్సీ ద్వారా



24 వేల" పైగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు అన్ని భర్తీ చేయాలి..ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్ మరియు స్కావెంజర్లను నియమించాలి.. విద్యా హక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం సీట్లు కేటాయించాలి .తెలిపారు .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్ ,రాష్ట్ర నాయకులు లండం మల్లేష్ ,గోపిగిరి నరేష్, ఎడవెల్లి అభి, కాసోజు శివ చారి నేనావత్ సుమన్ నాయక్ అనిల్ నాయక్ ు పాల్గొన్నారు..



## సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు వెంటనే తేల్చాలి : ఆర్. మధుసూదన్ రెడ్డి.

జన సముద్రం న్యూస్ ,మణుగూరు, జూన్ 25. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు వెంటనే తేల్చి, సీఎం పీఎఫ్ బ్యాలెన్స్ చిట్టీలు అందించాలని ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు ఆర్. మధుసూదన్ రెడ్డి సింగరేణి యాజమాన్యాన్ని కోరారు. మంగళవారం సింగరేణిలోని వివిధ విభాగాల కాంట్రాక్టు కార్మికుల సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా కాంట్రాక్ట్ కార్మికులు పలు సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చారు. ప్రధానంగా సీఎం పిఎఫ్ లెక్కలు గత మూడు సంవత్సరాల నుండి తేల్చడం లేదని, సీఎం పిఎఫ్ చిట్టీలు ఇవ్వడం లేదని, అదేవిధంగా కే సి హెచ్ పి లో బెల్ట్ క్లీనింగ్ కార్మికులు గా గత అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్నప్పటికీ సెమీ స్కిల్డ్ వేతనాలు చెల్లించకుండా అన్ స్కిల్డ్ వేతనాలు చెల్లిస్తున్నారని, ప్రైవేట్ సెక్యూరిటీ గార్డుల డిస్ట్రిబ్యూషన్ విషయంలో కొన్ని సమస్యలు ఎదురవుతున్నాయని కార్మికులు వారి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పై సమస్యలను స్థానిక సింగరేణి అధికారుల దృష్టికి తీసుకుపోగా పర్మినెంట్ కార్మికుల సిఎంపిఎఫ్ లెక్కలు చూస్తున్నామని, ఆన్లైన్ చేస్తున్నామని, ఈ నెలాఖరు వరకు పర్మినెంట్ కార్మికుల సీఎం పి ఎఫ్ లెక్కలు, ఆన్లైన్ పని పూర్తయిన తర్వాత వచ్చే నెల నుండి కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు, ఆన్లైన్ ప్రక్రియను ప్రారంభిస్తామని చెప్పారని, ప్రైవేట్ గార్డుల డిస్ట్రిబ్యూషన్ సమస్యలను కూడా వారితో మాట్లాడి పరిష్కరిస్తామని సంబంధిత అధికారులు తెలిపారని అన్నారు. కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ లెక్కలు, సీఎం పీఎఫ్ లెక్కల చిట్టీలు త్వరగా అందించడానికి కృషి చేయాలని, కే సి హెచ్ పి బెల్ట్ క్లీనింగ్ కార్మికులకు సెమీస్కిల్డ్ వేతనాలు చెల్లించాలని సింగరేణి యాజమాన్యాన్ని కోరారు.ఈ సమావేశంలో ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు వి. జానయ్య, పి. సంజీవరెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.



## దేశినీ కోటి ఆధ్వర్యంలో ప్ల కార్డుల నిరసన

జన సముద్రం న్యూస్ హుజూరాబాద్ జూన్25://ప్రతినిధి సతీష్ పల్లె//పాడి కౌశిక్ రెడ్డి చేసిన అక్రమాలను నిరుపెంచేందుకు చెల్పూర్ హనుమాన్ టెంపుల్ లో దేవుడిపై ప్రమాణం చేసేందుకు దేశిని కోటి ఆధ్వర్యంలో ప్లకార్డులు ప్రదర్శిస్తూ ర్యాలీగా వెళ్లడం జరిగింది .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పెద్దలు పత్తి కృష్ణారెడ్డి, ఆర్కాల వీరేశలింగం, పొనగంటి మల్లన్న , నేరెళ్ల మహేందర్ , బాలసాని రమేష్ , కౌన్సిలర్ బొంగుని వీరన్న పొన్నగంటి రాము ,దేశిని సదానందం పెద్ది కుమార్ సదానందం ఉడుత వెంకటేష్ శ్రీనివాస్ రాజకుమార్ రామచంద్రం దేవరాజ్ అజయ్ సునీల్ ఖలీల్ సురేష్ గారు కాంగ్రెస్ నాయకులు కాంగ్రెస్ శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.



## చనిపోయిన కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్య

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ జూన్ 25 పట్టణ కేంద్రంలో 10 రోజుల క్రితం వడదెబ్బతో చనిపోయినా సంచార జాతుల మందుల కులం సంగం వడపల్లీ ముత్తయ్య కుటుంబానికి 25 కేజీ ల బియ్యం సహాయం చేసినా కాంగ్రెస్ పార్టీ అర్బన్ అధ్యక్షులు ఘణపురపు అంజయ్యవారితో పాటు ఈ కార్యక్రమంలో టి పి సి సి ఓబిసి స్టేట్ కోఆర్డినేటర్ పిండ్రాల రాందాసుటౌన్ ప్రధాన కార్యదర్శి చిరంజీవి బండార,టౌన్ కార్యదర్శి, కార్తిక్ గౌడ్,కుమార్, ఉప్పలయ్య, శ్రీను, విజయ్ నాగరాజు, భాస్కర్, పాల్గొన్నారు...

## మనస్థాపం చెంది పురుగుల మందు తాగి మహిళా మృతి





ఎల్కతుర్తి జూన్ 25 జన సముద్రం న్యూస్ హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామానికి చెందిన కింసారపు ఓదమ్మ వయసు 55 భర్త సారయ్య ఇరుగుపొరుగు కుటుంబాలతో పందుల విషయంలో గొడవపడి ఇరుగుపొరుగు కుటుంబాల వారు దూషించగా మనస్థాపము చెంది పురుగుల మందు తాగగా తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ తేదీ 24 తెల్లవారుజామున మృతి చెందినట్టుగా తెలిపారు విషయం తెలుసుకున్న ఎల్కతుర్తి ఎస్సై గోదారి రాజకుమార్ పోలీసు వారు మృతురాలు మరణం పై దర్యాప్తు జరిపి విచారణ చేపడతామని తెలిపారు




## వీపనగండ్ల మండల ప్రభుత్వ హాస్పిటల్ కు తిరిగి అందుబాటులోకి వచ్చిన అంబులెన్స్

జనసముద్రం వనపర్తి జిల్లా న్యూస్ జూన్ 25వనపర్తి జిల్లా వీపనగండ్ల మండల కేంద్రంలో ప్రభుత్వ హాస్పిటల్ కు తిరిగి అందుబాటులోకి వచ్చిన అంబులెన్స్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజల విజ్ఞప్తి మేరకు రాష్ట్ర మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు గారు చొరవ తీసుకుని మండలంలోని 30 పడకల ప్రభుత్వ హాస్పిటల్ కు అంబులెన్స్ ను ఏర్పాటు చేశారు, ఇక నుంచి అన్ని వేళలా ప్రజలకు వైద్య సదుపాయం కోసం అంబులెన్స్ అందుబాటులో ఉంటుందని అధికారులు తెలియజేశారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల విజ్ఞప్తి మేరకు ఆంబులెన్స్ ఏర్పాటు చేయించిన మంత్రి జూపల్లి కృష్ణారావు గారికి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.



## తిమ్మాపురం గ్రామపంచాయతీపై ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి

దామరచర్ల మండలం.జూన్ 25.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామపంచాయతీ పై మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు.ఇప్పటి వరకు ఇట్టి గ్రామ పంచాయతీకి దాదాపు 15 లక్షల రూపాయల నిధులు కేటాయించారు,5 లక్షలు రూపాయల సీసీ రోడ్డు మరియు అమ్మ ఆదర్శ పాఠశాల కింద తూర్పుతండ లో పాఠశాల మరమ్మత్తుల కోసం ఐదు లక్షల నిధులు కేటాయించారు మరియు వేసవికాలంలో తాగునీటి సౌకర్యాల కోసం రెండు లక్షల నిధుల కేటాయించి పడమటి తండాలో నూతన మోటర్లు మరియు పైపులైన్లు వేయించడం జరిగింది,ఎస్సీ కాలనీ లో సిసి రోడ్డు తిమ్మాపురం గ్రామ పంచాయతిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేశారు.



## సంగినేనిపల్లీలో జమ్ములతల్లి పూజలు

జనసముద్ర వనపర్తి జిల్లా న్యూస్ జూన్ 25వీపనగండ్ల మండలం సంగినేనిపల్లిలో గ్రామంలో జమ్ములమ్మ తల్లి పూజలు ఘన జరిగాయి ప్రతి మంగవరం చేసే జమ్ముల పూజలు ఈ మంగళవారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ప్రతి సంవత్సర తోల్యాట్టిణ జమ్ముల పండుగకు పూజలు ప్రజలు భక్తి శ్రద్ధలతో చేస్తారు, సంగినేనిపల్లి చుట్టూ పక్కల గ్రామ ప్రజలు కూడా అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుంట్టారు, కల్వరాల,బొల్లారం, సంపత్రాపల్లి, తూంకుంట, సంగినేనిపల్లి, వల్లబాపువార్, యేనబెట్ల, వీపనగండ్ల నుంచి కూడా వచ్చి జమ్ములమ్మతల్లి అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుంటారు



## కనక దుర్గమాతను దర్శించుకున్న పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల పిఏసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి విజయవాడ కనకదుర్గ మాతాని దర్శించుకోవడం జరిగింది.వారితో పాటు నెమరగోముల మాజీ ఉప సర్పంచ్ మెట్టు మోహన్ రెడ్డి,మాజీ వార్డు సభ్యులు కొరిమిల్ల కృష్ణా రెడ్డి,నాయకులు ఆమిదాల పాండు గౌడ్,రాజు ఉన్నారు.

## రోడ్డు నిర్మాణ సమాచారం ఇవ్వండి : సామాజిక కార్యకర్త కర్నే బాబురావు.

జన సముద్రం న్యూస్ ,మణుగూరు ,జూన్ 25.సింగరేణి ఆధ్వర్యంలో మణుగూరులో బొగ్గు టిప్పర్ల రాకపోక లు ప్రజల రవాణా కోసం కొత్తగా వేసిన రోడ్డు ద్విచక్ర వాహనదారులు ఏమాత్రం అప్రమత్తంగా లేకున్నా కింద పడటం గాయాలు పాలవటం ఖాయం. సివిల్ అధికారుల పర్యవేక్షణ కరువైందా... సింగరేణి క్వాలిటీ కంట్రోల్ బోర్డు అధికారులు తనిఖీ లోపామా... కారణం ఏదైనా సింగరేణి కార్మికులు కష్టించి పనిచేసి తెచ్చిన లాభాలను అధికారులు ఈ రకంగా దుర్వినియోగం చేస్తున్నారనే వాదన ఏరియాలో బలంగా వినపడుతోంది, దీంతో మణుగూరు కు చెందిన సామాజిక కార్యకర్త కర్నె బాబురావు స్పందించి రోడ్డు నాణ్యత పై ఏరియా ఎస్ ఓ టు జి ఎం డి శ్యాంసుందర్ కి సమాచార హక్కు చట్టం కింద సమాచారాన్ని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు,సమాచార హక్కు చట్టం 2005 ప్రకారం ఈ క్రింది సమాచారాన్ని ఇవ్వవలసిందిగా కోరుతున్నానన్నారు ,సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మణుగూరు ఏరియా జిఎం కార్యాలయం నుండి పైలట్ కాలనీ మీదుగా మణుగూరు ఏడూళ్ళ బయ్యారం క్రాస్ రోడ్డు వరకు వయా పైలట్ కాలనీ మీదుగా ఇటీవల నూతనంగా నిర్మించిన రోడ్డు కొన్ని చోట్ల సగం రోడ్డు పూర్తిగా పాడైంది ఇందుకు సంబంధించి ఈ క్రింది సమాచారం కోరుచున్నాను, నూతనంగా నిర్మించిన రోడ్డు విమర్శలకు తావు ఇచ్చే విధంగా పాడైపోయినది, బిల్లుల చెల్లింపులు ప్రక్రియ పూర్తి అయిందా దీనిపై సివిల్ విభాగం అధికారులు స్పందించి సదరు కాంట్రాక్టర్ పై చేపట్టిన ఏమైనా చర్యల వివరాలు చేపట్టకపోతే దానికి సంబంధించిన వివరాలు కూడా రాత పూర్వకంగా తెలియజేయాల్సిందిగా కోరుతున్నానన్నారు, ఈ రోడ్డుకు పక్కనే ఉన్న డంప్ యార్డ్ నుండి వరద నీరు రోడ్డుపై నుంచి ప్రవహించి గతంలో దిగువనే ఉన్న గాంధీ నగర్ ను వరద నీరు ముంచెత్తిన అనుభవాల నేపథ్యంలో సివిల్ విభాగం అధికారులు తీసుకున్న చర్యల గురించి కూడా వివరాలు తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను, ఈ అంశంపై జిఎం గారిని కలిసి వివరణ అడుగుదామని ప్రయత్నం చేశానని ప్రయత్నం చేసిన ప్రతిసారి ద్వార పాలకుడు జిఎం ని కలవనివ్వటం లేదని అన్నారు. విజిటింగ్ హావర్స్ విజిటర్లకు ఉపయోగపడటం లేదని ఆయన వాపోయారు, సమాచార హక్కు చట్టం పట్ల కూడా వీరికి ఎంత మాత్రం గౌరవం లేకుండా కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు,



కార్మిక సంఘాల నాయకులు సైతం ఇక్కడ గంటల కొద్దీ వెయిట్ చేయాల్సిందేనని ,ఇక్కడ పనిచేస్తున్న కొంతమంది అధికారుల వ్యవహార శైలిపై కూడా సింగరేణి ఉన్నతాధికారులు ఏరియా కార్మిక సంఘాల నాయకులు కూడా స్పందించాలని కోరారు,మణుగూరు ఏరియా పారిశ్రామిక సంబంధాలు మెరుగుపరచాలని ఇక్కడి కొంతమంది అధికారుల శైలి పై సింగరేణి ఎండి ఎం బలరాం నాయక్ ని కలిసి ఏరియా పరిస్థితి వివరిస్తానని కర్నే బాబురావు విలేకరులకు తెలిపారు.

## పురోహిత పితామహులు రామా వజ్జల.కృష్ణమూర్తి గారిసంవత్సరీకములు.



జనసముద్రం జూన్ 25 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. భద్రాచలం దివ్య క్షేత్రం లో గత 60 సంవత్సరాలుగా పురోహిత వృత్తిలో ఉంటూ భద్రాచలం శ్రీశైలం వారణాసి మొదలగు దివ్య క్షేత్రాలకు లక్షల రూపాయలు విరాళంగా ఇచ్చిన సీనియర్ పురోహితులుగాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు రామా వజ్జల. రవికుమార్ శర్మ తండ్రిగారైన స్వర్గీయ బ్రహ్మశ్రీ రామా వజ్జల. కృష్ణమూర్తిగారి సంవత్సరీకములు జూన్ 26 ,27, 28 తేదీలలో భద్రాచలం దివ్య క్షేత్రం శ్రీ గోవిందరాజ స్వామి వారి మఠం లో జరుగుతున్నట్లు వారి కుమారులు తెలియజేశారు. 94 సంవత్సరాల కు పైగా అందరికీ ఉపయోగపడేలా జీవన ప్రయాణం సాగించి, నిరంతరం శ్రీరామ ధ్యానంలో ప్రయాణిస్తూ మోక్ష రాముని పాదాల చెంతకు చేరుకున్న స్వర్గీయకృష్ణమూర్తి గారి యాడాది మాసికాలకు సంఘ సభ్యులు, మిత్రులు, శ్రేయోభిలాషులు ఈ కార్యక్రమాలలో పాల్గొనాలని వారి కుమారులు తెలియజేశారు.



## ఎమ్మెల్యే సొంత నిధులతో బునాదిగాని కాలువలోని గుర్రపు డెక్క ఆకు తొలగింపు

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్.25,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం మక్తఅనంతరం గ్రామంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి తన సొంత నిధులతో బునాదిగాని కాలువకు రెండు హిటచ్ లు 1జేసీబీ సహాయంతో గుర్రపు డెక్క ఆకుని తొలగించడం జరుగుతుంది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురకంటి సత్తి రెడ్డి,ముగ్దుంపల్లి ఎంపీటీసీ అమరేందర్ రెడ్డి,శెట్టి రాములు,కొండల్ రెడ్డి,లింగస్వామి, కుమార్,ముగ్దుంపల్లి,గొల్లగూడెం,అన్నంపట్ల రైతులు పాల్గొన్నారు.



## లాటరీ ద్వారా క్యాటరింగ్ టెండర్లు కేటాయించాలి టిజిపిఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు దార మధు ఆర్ సి ఓ కు వినతి

జనసముద్రం : జూన్ 25 ( పెద్దపల్లి జిల్లా ఇంచార్జ్ ) కరీంనగర్ జిల్లా రీజినల్ కో ఆర్డినేటర్ కు వినతి...ప్రభుత్వ గురుకులాలకు నాణ్యమైన సరుకులను సరఫరా చేసే వారికే క్యాటరింగ్ టెండరు కేటాయించాలని టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్ దార మధు అన్నారు.ఈ మేరకు టి జి పి ఏ జిల్లా అధ్యక్షులు సిలుముల సంజీవ్ తో పాటు సోమవారం ఆర్ సి ఓ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. అనంతరం దార మధు మాట్లాడుతూ,తక్కువ ధరకు టెండర్లను దక్కించుకున్న కాంట్రాక్టర్లు నాణ్యతలేని ఆహార పదార్థాలను పిల్లలకు సరఫరా చేస్తున్నారని ఆరోపించారు.నాసిరకం ఆహారపదార్థాల వలన విద్యార్థులు అస్వస్థతలకు గురై కొన్ని సందర్భాల్లో చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.నాణ్యతలేని వస్తువులను సరఫరా చేసే వారిని బ్లాక్ లిస్టులో పెట్టాలని,పిల్లల ప్రాణాలను లెక్కచేయని వారిని సంఘవిద్రోహులుగా గుర్తించి కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.లాటరి పద్ధతి ద్వారా కాంట్రాక్టరులను ఎంపిక చేయాలని దార మధు కోరారు,ఆర్ సి ఓ పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళుతానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా కోశాధికారి దుర్గం కుమార్,జిల్లా సంయుక్త కార్యదర్శి మెరుగు తిరుపతి, జిల్లా కార్యవర్గ సభ్యులు,మల్లాపూర్ బాలికల గురుకుల పాఠశాల కళాశాల తల్లిదండ్రుల కమిటి అద్యక్షులు సుంచు మల్లేశం,జిల్లా కార్యవర్గ సభ్యులు కాల్వ కుమార్ లు పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జాతీయ అవార్డును అందుకున్న సత్యం మొబైల్స్ ముసిని సత్యం



జన సముద్రం ప్రతినిధి దేవరకొండ జూన్ :25 దేవరకొండ పట్టణంకి చెందిన ముసిని సత్యం జూన్ 25 వ తేదీన హైదరాబాదులోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన బహుజన వెస్టర్న్ రైటర్స్ ఏడవ రాష్ట్రస్థాయి సమావేశం సందర్భంగా వెస్టన్ ఇండియన్ కాన్ఫరెన్స్ లో బహుజన సాహిత్య అకాడమీ వారు అందించేటటువంటి అవార్డులలో భాగంగా జాతీయ చైర్మన్ నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీద ముసిని సత్యం జాతీయ అవార్డును వారి చేతుల మీద అందుకున్నారు. గత పది సంవత్సరాలుగా సోషల్ ఆక్టివిటీస్ లో ఇప్పుడున్న యువత మంచి మార్గంలో నడవాలని సందేశం ఇవ్వడంలో కృషి చేసినందుకు గాను, సామాజిక సేవ చేసినందుకు , అవార్డును అందించారు.అవార్డును సెలెక్ట్ చేసినటువంటి సెలక్షన్ రాష్ట్ర కమిటీ మెంబెర్ డాక్టర్ చింతపల్లి శ్రీనివాస్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశానికి వివిధ రాష్ట్రాల నుంచి 200 మంది డెలిగేట్స్ హాజరయ్యారు.బహుజన అకాడమీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నేను మరింత ఉత్సాహంతో సమాజక ఉద్యమాలలో పాల్గొని ప్రజలకు చేరువై అన్ని వర్గాలను కలుపుకొని పోయి సేవ చేశానని తెలిపారు.





## చింతపల్లి ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ

జూన్ 25 (జన సముద్రం న్యూస్ చింతపల్లి ).చింతపల్లి మండల ప్రెస్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అలీ(వార్త పత్రిక ), ఉపాధ్యక్షుడిగా కేశగోని పరమేశ్వర్ (నమస్తే తెలంగాణ ),ప్రధాన కార్యదర్శిగా ఆరెకంటి రాధాకృష్ణ (ప్రజాపక్షం), కోశాధికారిగా గోవిందు ప్రసాద్ (వి3 న్యూస్ ఛానల్), సహాయ కార్యదర్శులుగా జెల్లా నర్సింహా (నవతెలంగాణ), కేశగొని వెంకటేష్ (మన తెలంగాణ), పోల అశోక్ (సూర్య), గౌరవ అధ్యక్షులుగా బాబన్న (నినాదం), కార్యవర్గ సభ్యులుగా వనమాల వెంకటేష్, మొక్తాల శేఖర్,పుప్పాల వెంకటేశ్వర్లు,జోగు వెంకటేష్,,ప్రవీణ్ శర్మ, పసునూరి వెంకటేష్, విఠల్, సతీష్, సత్యనారాయణ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెస్ అసోసియేషన్ అధ్యక్షుడు అలీ మాట్లాడుతూ ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా ఉంటూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తనవంతు కృషి తన నియామకానికి సహకరించిన తోటి రిపోర్టర్లకు ధన్యవాదములు తెలిపారు...




## ఏ ఎస్ డి ఎస్ మరియు ఏపీఎస్ ఆర్టీసీ గోకవరం వారి ఆధ్వర్యంలో దివ్యంగులకు మరియు స్కూల్ పిల్లలకు బస్ పాస్ క్యాంప్

కూనవరం జన సముద్రం న్యూస్ :–అల్లూరి సీతారామరాజు జిల్లా కూనవరం మండలంలో బస్టాండ్ ఆవరణలోబస్సు పాస్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగింది 43 మంది దివ్యాంగులు బస్ పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది స్టూడెంట్ ఫ్రీ పాస్ కొరకు 83 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా స్టూడెంట్ మనీ పాస్ 38 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగింది నలుగురు రైల్వే పాస్ కోసం దరఖాస్తు చేసుకోవడం జరిగింది ముగ్గురు తెలంగాణ సదరం నెంబర్ డిలీట్ కొరకు దరఖాస్తు చేసుకోవడం జరిగింది మారుమూల ప్రాంతంలో ఉన్న నిరుపేదలైన దివ్యాంగులు మరియు నిరుపేద కుటుంబాలకు చెందిన స్కూలు పిల్లల ఆర్థిక పరిస్థితిని అర్థం చేసుకొని అందుబాటులో బస్సు పాస్ క్యాంప్ ఏర్పాటుచేసి ప్రజలు ఇబ్బంది పడకుండా బస్సు పాసులు అందిస్తున్న గోకవరం ఆర్టీసీ కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అదేవిధంగా ఈ క్యాంపులో ఏపీఎస్ఆర్టీసీ మార్కెటింగ్ నెంబర్ ఎంఎంఎస్ నల్ల వీర్రాజు మార్కెటింగ్ మెంబర్ కూనవరం సామాజిక కార్యకర్త ఎం.వి.వి రాజుఏ ఎస్ డి ఎస్ దివ్యాంగుల కోఆర్డినేటర్ రవి నెరపటి పాల్గొనడం జరిగింది.

# ఏలూరు తూర్పు వీధి లో నోట్ పుస్తకాలు పంపిణీ చేసిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణ

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 25 తూర్పు వీధిలోని 9వ డివిజన్ పిచ్చుక గుంట ఏరియాలో ఉన్న విఠలేశ్వర ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న బడేటి చంటి గారు, రెడ్డి అప్పల నాయుడు గారు..విరామమెరుగక, విశ్రమించక, నిరంతరం శ్రమిస్తూ ప్రజాశ్రేయస్సుతో పాటూ నియోజకవర్గాభివృద్ధికి కృషిచేస్తానని ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి పునరుద్ఘాటించారు.. నినాదమివ్వడమే కాదు తాను కూడా ఇచ్చిన మాటను సమర్థవంతంగా అమలు చేసి చూపించేవారే నిజమైన నాయకులవుతారు.. అటువంటి కోవకు చెందిన వారే మన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి.. తనను కలిసేందుకు వచ్చే వారంతా తన కోసం బొకేలు, శాలువాలు వంటివి కాకుండా విద్యార్థులకు ఉపయుక్తమయ్యేలా నోటు పుస్తకాలను తీసుకురావాలని బడేటి చంటి పిలుపునిచ్చారు.. ఆ నినాదాన్నందుకున్న పలువురు నాయకులు, కార్యకర్తలు నోటు పుస్తకాలను తీసుకువచ్చి ఆయనకు అందిస్తూ ఉన్నారు.. అలా వచ్చిన పుస్తకాలను ఎక్కడికక్కడ విద్యార్థులకు పంపిణీ చేస్తూ వస్తున్నారు ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి.. తాజాగా ఏలూరులోని 9 వ డివిజన్ పరిధిలోఉన్న తూర్పు వీధిలోని పిచ్చుకగుంట ఏరియాలో విఠలేశ్వర ప్రాథమిక పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, జనసేన పార్టీ ఇంచార్జ్జి రెడ్డి అప్పల నాయుడు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు..ఈ సందర్భంగా రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు తలపెట్టడం శుభపరిణామం అని, దీనికి నన్ను ప్రత్యేకంగా ఆహ్వానించిన మన ఎమ్మెల్యే చంటి గారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు.. చాలా సంతోషంగానూ ఉందని,మన ఎమ్మెల్యే గారు ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన కోరారు..ఇది చాలా మంచి కార్యక్రమం అని



విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించడం ప్రోత్సహించడం, ఉపాధ్యాయులు విద్యార్థులకు మంచి క్రమశిక్షణ నేర్పించడం, దానికి మన వంతుగా ఎంతో కొంత సాయం చేయడం అన్నవి చాలా శుభ పరిణామం అని అన్నారు.. ఇటువంటి కార్యక్రమం వల్ల పిల్లల్లో నైపుణ్యం పొంది వారిలో చైతన్యం పెంచడానికి చాలా ఉపయోగపడుతుందని వివరించారు..ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో ఉన్న తెలుగుదేశం బిజెపి పార్టీల నాయకులతో పాటు 9 వ డివిజన్ క్లస్టర్ ఇంచార్జ్జి ఓబిలిశెట్టి శ్రావణ్ కుమార్ గుప్తా, డివిజన్ ఇంచార్జ్జి కీర్తి కృష్ణ నాయుడు, జనసేన బుద్ధా నాగేశ్వరరావు, కంభంపాటి రామ్మోహన్ రావు,నందివాడ వెంకట రమణ, షేక్ కరీమ్, రాము,బొందిలి ప్రీతమ్,లోవరాజు,పెమ్మిశెట్టి నాని, భాను,చిత్తరి శివ పాల్గొన్నారు..



## ఖరీఫ్ వేళ అప్రమత్తంగా ఉండి పంటలకు సకాలంలో సాగునీరు అందేలా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం.జూన్.25.మెట్ట ప్రాంత (అప్ ల్యాండ్) భూములకు సాగునీటి విడుదల విధానం, పంట కాల్వల పూడికతీత పనులపై క్షేత్రస్థాయిలో అధ్యయనం జరిపి నివేదిక సమర్పించాలని ఆదేశంఇరిగేషన్, విద్యుత్ రంగాల ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుఖరీఫ్ సాగు ప్రారంభం అవుతున్న వేళ గన్నవరం నియోజకవర్గ పరిధిలోని రైతుల సమస్యలు పరిష్కరించేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులకు సకాలంలో సాగునీరు అందే విధంగా చర్యలు చేపట్టాలని ఇరిగేషన్ శాఖ ఉన్నతాదికారులను యార్లగడ్డ వెంకట్రావు ఆదేశించారు. పట్టిసీమ కాలువ ద్వారా మెట్ట ప్రాంత భూములకు సాగునీరు అందించేందుకు ఏయే ప్రాంతాల్లో మోటర్లు అవసరమౌతాయో క్షేత్ర స్థాయిలో అధ్యయనం చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. పంటకాల్వల పూడికతీత పనులు చాలా కాలంగా పెండింగ్ ఉన్నందున వాటిని వెంటనే బాగుచేసేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. రైతు సంఘాల నేతలు, ఇరిగేషన్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు......

## భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడును..... మర్యాదపూర్వకంగా కలిసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### వెంకయ్య నాయుడు లాంటి మహానుభావులను కలవడం ఎంతో గర్వంగా ఉంది: ఎమ్మెల్యే వెనిగండ్ల రాము

### ఎమ్మెల్యే రాముతో కొద్దిసేపు ముచ్చటించిన.... వెంకయ్య నాయుడు

జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.25. ఢిల్లీలోని ఆయన స్వగృహంలో వెంకయ్య నాయుడును మంగళవారం మర్యాదపూర్వకంగ కలిసిన గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము.పుష్పగుచ్ఛం అందజేసి, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య వద్ద ఆశీస్సులు తీసుకున్న ఎమ్మెల్యే రాము. ఎమ్మెల్యే రాముతో కొద్దిసేపు ముచ్చటించిన వెంకయ్య నాయుడు. గుడివాడ అభివృద్ధి కోసం..... రూపొందించుకున్న ప్రణాళికలను వెంకయ్య నాయుడుకు వివరించిన ఎమ్మెల్యే రాము. చక్కటి విజన్ తో ప్రజలకు సేవ చేసేందుకు ఉత్సాహం చూపుతున్న రామును అభినందించిన.... మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రజలకు మంచి చేసేలా రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగించాలని.... ఎమ్మెల్యే రాముకు సూచించిన వెంకయ్య నాయుడు. రాజకీయాల్లో లెజెండ్ అయిన వెంకయ్య నాయుడు సూచనలు పాటిస్తూ ముందుకు వెళతాను: ఎమ్మెల్యే రాము ఎమ్మెల్యే వెనిగండ్ల రాము కామెంట్స్ పెద్దలు వెంకయ్య నాయుడు చెప్పిన ప్రతి మాట ఎంతో విలువైనది. రాజకీయాల్లో వెంకయ్య నాయుడు లాంటి గొప్ప వ్యక్తులను....ఆదర్శంగా తీసుకుని.... ప్రజా ప్రతినిధులంటే మరింత గౌరవం పెరిగేలా పనిచేస్తా. బూతులు మాట్లాడడం.... రాజకీయ కక్ష సాధింపు నాకనవసరం. గుడివాడ ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం.... గుడివాడను అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడమే నా లక్ష్యం.







## టిడిపి యువ నాయకులు విజయ కుమార్ రెడ్డి అన్నదానం



రైల్వే కోడూరు జన సముద్రం న్యూస్ జూన్ 25ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం వాస్తవ్యులు కీర్తిశేషులు ఎర్రబోలు సుబ్రహ్మణ్యం రెడ్డి గారి కుమారుడు, రైల్వే కోడూరు నియోజకవర్గం టిడిపి యువ నాయకులు ఎర్రబోలు విజయ్ కుమార్ రెడ్డి 25/06/2024న జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం నందు చిన్నారులకు వృద్ధులకు దివ్యాంగులకు బాల బాలికలకు దాదాపు 80 మందికి పైబడి ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చిన గొప్ప దాన గుణం కలిగిన టిడిపి యువ నాయకులు ఎర్రబోలు విజయ్ కుమార్ రెడ్డి వారి తండ్రిగారి నాలుగవ వర్ధంతి సందర్భంగా జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం సందర్శించి ఆశ్రమమునకు ఖరీదైన డోర్ రును డొనేట్ చేసి డోరు మీద వారి తండ్రి కీర్తిశేషులు ఎర్రబోలు సుబ్రహ్మణ్యం రెడ్డి పేరును ముద్రించి ఆశ్రమం నకు విరాళంగా అందించి ఆశ్రమంలోని అందరి ఆకలి తీర్చిన ఎర్ర భూములు వారి కుటుంబ సభ్యులు కీర్తిశేషులు ఎర్రబోలు సుబ్రహ్మణ్యం రెడ్డి గారి ధర్మపత్ని ఎర్రబోలు అరుణ, కుమారుడు యువ టిడిపి నాయకులు ఎర్రబోలు విజయకుమార్ రెడ్డి, కుమార్తె ఎర్రబోలు హిమజా రెడ్డి, అల్లుడు పన్నాటి సుమంత్ రెడ్డి, మేనల్లులు ఓ.ఎన్. జనార్దన్ రెడ్డి, ఓ .ఎన్ రాంప్రసాద్ రెడ్డి, ఓ. ఎన్ , లక్ష్మీకర్ రెడ్డి, బావమరిది ఓ.ఎన్ శివశంకర్ రెడ్డి మొదలగువారు జీవనజ్యోతి ఆనంద నిలయం సందర్శించి ప్రత్యేక అన్నదానం వారి చేతుల మీదుగా వడ్డించారు అనంతరం వృద్ధులకు దివ్యాంగులకు శరీర నొప్పులకు, వెన్నుముక నొప్పులకు, ప్రత్యేకమైన ప్రోడక్ట్ అందించారు. జీవనజ్యోతి ఆనంద నిలయము నందు ఆకలి తీర్చుకున్న ప్రతి ఒక్కరూ ఎర్రబోలు వారి కుటుంబ సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు

# యార్లగడ్డ చెంతకు గన్నవరం విమానాశ్రయ విస్తరణలో భూములు కోల్పోయిన రైతులు

జనసముద్రం న్యూస్ గన్నవరం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. జూన్.25.ప్రభుత్వ ఒప్పందం ప్రకారం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని విజ్ఞప్తిప్రభుత్వ సహకారంతో త్వరలోనే సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావుగన్నవరం విమానాశ్రయ విస్తరణలో భూములు కోల్పోయిన రైతులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వ ఉన్నతాధికారులైన జిల్లా కలెక్టర్ తో చర్చించి త్వరలోనే ఆదిశగా చర్యలు చేపడతామని గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు రైతులకు హామీ ఇచ్చారు. అజ్జంపూడి, గన్నవరం, బుద్దవరం తదితర గ్రామాల నుండి విమానాశ్రయ విస్తరణ వలన భూములు కోల్పోయిన రైతులు సోమవారం సాయంత్రం యార్లగడ్డ వెంకట్రావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలిశారు.గన్నవరం విమానాశ్రయాన్ని అంతర్జాతీయంగా అభివృద్ధి చేసేందుకు 2014-19 మధ్య టిడిపి ప్రభుత్వం ప్రణాళికలు రచించింది. దీనికోసం భూసేకరణ అనివార్యమైంది. గన్నవరం చుట్టుపక్కల గ్రామాల్లో విమానాశ్రయానికి ఆనుకుని దాదాపు 730 ఎకరాలు సమీకరించింది.ముందు తమ భూములు ఇచ్చేందుకు రైతులు వ్యతిరేకించినా విమానాశ్రయం అభివృద్ధికి ఇచ్చే భూములకు బదులు రాజధాని అమరావతిలో స్థలాలు కేటాయిస్తామన్న ప్రభుత్వ హామీతో భూములిచ్చారు. అమరావతి రైతుల తరహాలోనే కౌలు ఇచ్చి 1450 గజాల స్థలాన్ని అమరావతిలో ఇచ్చేందుకు ఒప్పందం కుదిరింది.తదనంతరం ప్రభుత్వం మారడంతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం సకాలంలో కౌలు డబ్బులు రైతులకు అందజేయలేదు, దీంతో రైతుల్లో మానసికంగా ఆందోళనలు చెలరేగాయి. రాజధానిలో భూములు కొందరికే రిజిస్ట్రేషన్ కావటం, ఇచ్చినవి ఎక్కడో స్పష్టత లేకపోవటం, రాజధాని మార్పు ప్రకటన వంటి అంశాలు భూ త్యాగం చేసిన అన్నదాతలను ఆందోళనకు గురి చేశాయి. రాష్ట్ర ప్రభుత్వం సమీకరించిన భూమి కేంద్రానికి



అప్పగించటంతో విమానాశ్రయం అభివృద్ధిలో భాగంగా ఆ భూమి చుట్టూ ప్రహరీ నిర్మించి అభివృద్ధి పనులు వేగవంతం చేశారు. అటు సరైన పరిహారం అందక, ఇటు ఉన్న భూమిపై అధికారాన్ని కోల్పోయి ఆందోళన చెందుతున్న రైతులు సోమవారం యార్లగడ్డ వెంకట్రావును ఆయన క్యాంపు కార్యాలయంలో కలసి ప్రభుత్వ ఒప్పందం మేరకు సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా యార్లగడ్డ వెంకట్రావు మట్లాడుతూ ఆనాడు చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ఏదైతే ఒప్పందం కుదుర్చుకుందో ఆ ఒప్పందాన్ని అమలు చేసే విధంగా చిత్తశుద్ధితో కృషి చేస్తానని వారికి భరోసా కల్పించారు. ఆర్అండ్ఆర్ ప్యాకేజీ తదితర హామీ లపై జిల్లా కలెక్టర్ గారితో చర్చిస్తామని త్వరలోనే భూములు కోల్పోయిన వారందరికీ న్యాయం జరుగుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# చుట్టల కార్మికుల కూలీ రేట్లు పెంచాలని కోరుతూ ప్రదర్శన

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 25 అనుబంధ సంఘం చుట్టల కార్మికుల సంఘం ఆధ్వర్యంలో కూలి రేట్లు పెంచాలని కోరుతూ ఏలూరు టూ టౌన్ ఏరియా చాపలతూము సెంటర్ నుండి..ప్రదర్శనగా బయలుదేరి బోస్ బొమ్మ సెంటర్ మీదుగా తోలు షాపు రోడ్డు నుండి మీసాల అప్పలస్వామి గుడి మీదుగా జడ సోమరాజు గారు చుట్టల కంపెనీ వద్దకు ప్రదర్శన చేరుకున్నది.ఈ లికార్యక్రమాన్ని ఉద్దేశించి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి బద్దా వెంకట్రావు మరియు ఏలూరు నగర ప్రధాన కార్యదర్శి యర్రా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరు..నగరంలో పనిచేస్తున్న చుట్టల కార్మికుల కూలీరెట్ల పెంపుదల కాలపరిమితి జూలై 14వ,తేదీతో ముగుస్తున్నది. టొబాకో మాన్యుఫ్యాక్చర్స్ అసోసియేషన్ యజమాని వారు సానుకూలంగా వ్యవహరించి కూలిరెట్ల పెంపుదల చేయాలని తెలియజేసినారు.. ప్రస్తుత పరిస్థితులో మార్కెట్లో ధరలు విపరీతంగా పెరిగి ఉన్నాయి. అదేవిధంగా ఏలూరు నగరంలో పనిచేస్తున్న చుట్టల కార్మిక వర్గం ఐక్యంగా ఉండి చట్టబద్ధమైనటువంటి సౌకర్యాలు, సదుపాయాలు సాధించుకునే విషయంలో సంఘటితగా వ్యవహరించాలని కార్యవర్గానికి పిలుపునిచ్చినారు. ఆ నేపథ్యంలో యజమానులవారుధరలకు అనుకూలంగా కూలి రెట్ల పెంపుదల చేయాలని నాలుగు రకాల డిమాండ్స్ తో కూడిన పత్రాన్ని .మ్యానుఫ్యాక్చర్ యజమానులు వారికి ఇవ్వటం జరిగినది. తక్షణం చర్చలు ప్రక్రియ మొదలు పెట్టాలని యజమానులను డిమాండ్ చేయటం జరిగినది. కార్మికుల కోర్కెల పత్రం అందుకునే వారిలో టుబాకో మ్యాన్ఫెక్చర్స్ అసోసియేషన్ యజమానువారు శంఖా బత్తుల రమేష్ గారు,కట్రేటి చందు గారు, జాడ రవి గారు, వినతి పత్రాన్ని అందుకున్న




వారిలో ఉన్నారు, వారు స్పందిస్తూ త్వరలో కూలి రేట్ల పెంపుదల చర్చలు ప్రక్రియను మొదలు పెడతామని చుట్టల కార్మిక వర్గానికి హామీ.ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమానికి ఏలూరు నగర నాయకులు దూళ్ళ వీరి నాయుడు, మంగరాజు రాము, మీసాల రమణ, నూకరాజు, కాకర్ల శ్రీను, నవ్వుడు నెహ్రూ బాబు, వి.చంటి, హాజరైన కార్మికులు సీత, కృష్ణవేణి, మహాలక్ష్మి, రమ్య, బిందు, శ్యామల, రాఘవ, రాము, శ్రీదేవి, అప్పలరాజు, మణి, హేమావతి, రాఘవమ్మ, తేజ, భవాని, రమణమ్మ, గౌరీ, కుమారి, దుర్గమ్మ, కనకమ్మ, కాశి,జయమ్మ, రమ్య, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.




## ఈనెల 28న జరుగనున్న జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్.



జనసముద్రంన్యూస్, జూన్25,పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల, వెల్దుర్తి. పట్టణంలోని " బంగ్లా గ్రౌండ్లో " ఈనెల 28 న జూలకంటి నాగిరెడ్డి మెమోరియల్ ఓపెన్ క్రికెట్ టోర్నమెంటు ప్రారంభించబడును. ఈ టోర్నమెంట్ లో మొదటి బహుమతిగా 1,33,318/-, రెండవ బహుమతిగా 93,318/-, మూడవ బహుమతిగా 63,318/- ,నాలుగవ బహుమతిగా 33318/-. మరియు మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 10,000/-బెస్ట్ బ్యాట్స్ మెన్, బెస్ట్ బౌలర్, మరియు ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ బహుమతులు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా అందజేయునట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల క్రీడాకారులు 3000/- రూ.ల ఎంట్రీ ఫీజుతో, టోర్నమెంట్ నిర్వాహకులు రామకృష్ణ (పొన్ను) 7337400575, మరియు శ్రీవాత్సవ 7416465482, కమిటీ వారిని సంప్రదించగలరు.

# పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలను విరాళంగా అందించిన తెలుగు వెలుగు

జన సముద్రం న్యూస్,25 జూన్,అనంతపురం. పర్యావరణ పరిరక్షణ కోసం లక్ష మొక్కలను ఉచితంగా పంపిణీ చేసిన సందర్భంగా పిరమిడ్ ధ్యానియోగ గురువు శ్రీ హనుమంతు గారిని తెలుగు వెలుగు సాహిత్య ,సామాజిక సేవా సంస్థ అధ్యక్షులు టివి రెడ్డి అభినందిస్తూ సత్కరించి వంద మొక్కలను విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా టీవీ రెడ్డి మాట్లాడుతూ విపరీతమైన కాలుష్యం వల్ల పర్యావరణం కరువై ,భూమి తీవ్రమైన ఉష్ణోగ్రతలకు గురి అవుతున్నది .అంతేకాకుండా ప్రాణవాయువు కరువై లక్షలాదిమంది ప్రజలు రోగాల బారినపడి చనిపోతున్నారు. కరోనా సమయంలో ముఖ్యంగా నగరాల్లోని ప్రజలు ఆక్సిజన్ కొనాలన్న దొరకక, వేలాదిమంది చనిపోయారు కానీ పచ్చని చెట్లు ఉన్న గ్రామాలలో ప్రాణవాయువు ఉండడం వల్ల ప్రాణనష్టం తక్కువగా ఉన్నదని వైద్యులు కూడా వెల్లడించారు. ప్రాణవాయువును పెంచి, పర్యావరణ కాపాడుటలో యోగా గురువు శ్రీ హనుమంతు గారు ఇప్పటికే లక్ష మొక్కలను ఉచితంగా పంపిణీ చేశారు. ఆయన సేవలు మరింత విస్తృతం కావాలని, ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలని ,ఒక చెట్టును నరికే ముందు పది మొక్కలు నాటే విధంగా ప్రతిన పునాలని పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో సంస్థ



కార్యదర్శులు మస్తానప్ప, లక్ష్మీదేవి ,మురళీకృష్ణారెడ్డి, ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా కలిసిన తుర్రం తమ్మయ్య

జన సముద్రం న్యూస్ చింతూరు : అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలం ఎడుగురాళ్ల పల్లి గ్రామంలో నుండి తుర్రం తమ్మయ్య నూపా చందు ఈరోజు ఆంధ్రప్రదేశ్ నూతన పర్యాటక. సినిమాటోగ్రాఫి శాఖ మంత్రి వర్యులు కందుల. దుర్గేష్ ని మర్యాదపూర్వకంగా నిడదవోలు వారి క్యాంపు కార్యాలయంలో కలిసి శాలువా తో సత్కారించి హార్ధిక శుభాకాంక్షలు తెలియపరిచిన రంపచోడవరం నియోజకవర్గం చింతూరు మండలకి చెందిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు తుర్రం తమ్మయ్య. నూపా చందు పలువురు పాల్గొన్నారు.



## ప్రశాంతంగా జరిగిన కారంపూడి
## డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పాఠశాల ఎంట్రన్స్ పరీక్ష

జనసముద్రంన్యూస్, జూన్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, కారంపూడి. కారంపూడి లోని డా.బి.ఆర్.అంబేద్కర్ గురుకులం పాఠశాలలో చేరేందుకు నిర్వహించే ఎంట్రన్స్ పరీక్ష మంగళవారం ప్రశాంతంగా జరిగినట్లు ప్రిన్సిపాల్ వనపాల్ రెడ్డి తెలియజేశారు. ఈ ఎంట్రన్స్ పరీక్ష జరిగే తీరును యంఇఓ రవికుమార్ పర్యవేక్షించటం జరిగింది. ఈ ఎంట్రన్స్ పరీక్ష రాసేందుకు వివిధ గ్రామాలకు చెందిన విద్యార్థులు హాజరై పరీక్ష రాశారు.



## ఏపీ మాజీ సీఎం జగన్.. మితిమీరిన భద్రత
## ఏర్పాటు చేసుకున్నారంటూ, ప్రభుత్వానికి ఫిర్యాదులు

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 25 జనసముద్రం న్యూస్ విజయవాడ తాడేపల్లి సమాచారం:-మాజీ సీఎం జగన్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యుల భద్రత కోసం 986 మంది పోలీసులు రక్షణ కల్పిస్తున్నారు.సీఎం చంద్రబాబుకు పోటీగా జగన్ స్పెషల్ సెక్యూరిటీ గ్రూపును ఏర్పాటు చేసుకున్నారు.సముద్రం, ఆకాశం, భూమిపై పోరాడేలా శిక్షణ ఇప్పించారు.ఇజ్రాయెల్ ఆయుధాలు తెప్పించారు. జగన్ భద్రత కోసం ప్రాణాలకు తెగించి పోరాడేలా 379 మందికి ప్రత్యేక శిక్షణ ఇచ్చారు.రాష్ట్రపతి, ప్రధానమంత్రిని మించిన స్థాయి భద్రత ఏర్పాటు చేసుకోవడం ద్వారా సెక్యూరిటీ మాన్యువల్ ను ఉల్లంఘించారని ఆరోపణలు వచ్చాయి. జగన్ తన ప్యాలెస్ కు ఆక్టోపస్ కమాండోలతో భద్రత కల్పించుకున్నారని, బూమ్ బారియర్స్, టైర్ కిల్లర్స్, బొల్లార్డ్స్, రిట్రాక్టబుల్ గేట్లు ఏర్పాటు చేసుకున్నారని, తాడేపల్లి ప్యాలెస్ కు 30 అడుగుల ఎత్తున ఐరన్ వాల్ ఏర్పాటు చేసుకున్నారని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు.




## ఎమ్మెల్యే మురళీమోహన్ ను
## కలిసిన ఏపీయూడబ్ల్యూజే నేతలు.

జనసముద్రంన్యూస్, జూన్ 25, పల్నాడు జిల్లా, మాచర్ల. పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ ను మంగళవారం నాడు ఏపీయూడబ్ల్యూజే(ఆంధ్రప్రదేశ్ యూనియన్ వర్కింగ్ జర్న లిస్ట్) నేతలు మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంద ర్భంగా పలువురు ఏపీయూడబ్ల్యూజే నేతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే మురళీమోహన్ చిత్తూరు జిల్లా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్షునిగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ, జర్నలిస్టుల ఉన్నతికి అహర్నిశలు శ్రమించి, జర్నలిస్ట్ అనే పదానికి సార్థకత చేకూర్చడమే కాక ఉద్యమనేతగా సుదీర్ఘకాలం ప్రయాణించి,ప్రజలకు మరింత సేవ చేయడానికి రాజకీయాల్లోకి అడుగుపెట్టి, పూతలపట్టు తెదేపా శాసనసభ్యునిగా పోటీ చేసి వైసీపీ కంచు కోటను బద్దలు కొట్టి, టిడిపి జెండాను రెపరెపలాడించడం జరిగిందని కొనియాడారు. ఏపీయూడబ్ల్యూజే నేతలు ఎమ్మెల్యే మురళీమోహన్ తో కలిసి జర్నలిస్ట్ కు సంబంధించిన పలు అంశాల గురించి చర్చించడం జరిగింది. ఎమ్మెల్యే మురళీమోహన్ సానుకూలంగా స్పందించి పాత్రికేయుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర జిల్లా నాయకులు, పలనాడు జిల్లా నాయకులు దాసరి భువన్, మురళి రాజు, నాగరాజు, కొత్త మాసు శ్రీరామ మూర్తి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పార్టీలకతీతంగా సహకరిస్తాం" : దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ జూన్ 205దుగ్గిరాల లోని క్యాంపు కార్యాలయంలో దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి , శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపిన దెందులూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి.దెందులూరు ఎమ్మెల్యేగా 3దశాబ్దాల చరిత్రను తిరగరాస్తూ భారీ మెజారిటీతో గెలుపొందిన చింతమనేని ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆలపాటి నరసింహ మూర్తిఈ సందర్భంగా దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ "రాజకీయాలు ఎప్పుడూ హుందాతనంగా ఉండాలని, కష్టాల్లో ఉన్న పేద ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీలకతీతంగా సేవలు అందించటానికి తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, కూటమి ప్రభుత్వంలో అందించనున్న సూపర్6 పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తామని, నియోజకవర్గం లోని సమస్యలు ఏవైనా ఉంటే అవి స్థానికంగా ఉండే తమ పార్టీ నాయకుల దృష్టికి తీసుకు వస్తే, పరిష్కార దిశగా సత్వరమే చర్యలు చేపడతామని చింతమనేని ప్రభాకర్ తెలిపారు..ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా, సీనియర్ నాయకులు తాతా సత్యనారాయణ సహా పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..





## ఓ మోస్తారు వర్షం ముక్కా వారి పల్లెలో

రైల్వేకోడూరు జనసముద్రం న్యూస్ జూన్ 25ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లి క్రాస్ రోడ్డు నుండి పెద్ద ఓ రంపాడు వరకు రాత్రి 7:30 నుండి 8 గంటల వరకు ఓ మోస్తరు వర్షం ఈదర గాలులతో కూడిన వర్షం ఒక మోస్తారు వర్షం కురిసినట్లు వర్షానికి ఇబ్బంది పడిన ప్రయాణికులు ప్రజలు తెలిపారు.




### వైసీపీ నీ కాంగ్రెస్ లో విలీనం దిశగా అడుగులు ...
### త్వరపడండి..! ఆలస్యం అయితే ఆశ భంగం.. అంటున్న కాంగ్రెస్ పార్టీ..

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ జూన్ 25 జనసముద్రం న్యూస్ కర్ణాటక బెంగళూరు న్యూస్:-తన చెల్లెలు % నా% షర్మిలని తప్పించండి కాంగ్రెస్ లో వైసీపీ పార్టీ నీ విలీనం చేస్తా అంటూ జగన్ కాంగ్రెస్ పార్టీ కి ఆఫర్... అంటూ చర్చ నిన్న అర్ధరాత్రి బెంగుళూరులో డీకే శివకుమార్ ముందు పులివెందుల ఎమ్మెల్యే జగన్ రెడ్డి ఆఫర్ పెట్టినట్లు గుసగుసలు... ఉన్న 11 మందిలో ఎంత మంది కూటమి వైపు చూస్తున్నారో అర్థం కావడం లేదు అంటూ తల పట్టుకున్న జగన్ రెడ్డి.ఇప్పటికే గెలిచిన నలుగురు ఎంపీలలో... వైసీపీ ముగ్గురు ఎంపీలు విజయసాయిరెడ్డి దూత గా వ్యవహారిస్తూ బీజేపీ లో చేరేందుకు సర్వం సిద్ధం చేసుకున్నట్లు సమాచారం...ఇదే జరిగితే వైఎస్ షర్మిల పరిస్థితి ఊహలకు అందని పరిస్థితి...?? వైయస్ వివేకానంద రెడ్డిని చంపారో అదే పరిస్థితి షర్మిల కు షర్మిల కుటుంబానికి జరుగుతుందని షర్మిల అభిమానులు విశ్లేషకులు గుసగుసలాడుతూ చెప్పు కొనుచున్నారని వినికిడి..



## దొనకొండ లో బడిబాటలో కార్యక్రమంలో భాగంగా
## అంగన్వాడి కేంద్రం నందు శుభ్రత పరిశుభ్రత కార్యక్రమాన్ని
## అంగన్వాడి పిల్లలకు నేర్పించటం జరిగింది.

జన సముద్రం న్యూస్-దొనకొండ ప్రతినిధి ప్రకాశం జిల్లా దొనకొండ లోవివి పురం నందు 67,,,66 స్కూల్ సెంటర్ నందు బడి బాటలో కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ స్కూల్ పిల్లలకి శుభ్రత పరిశుభ్రత పై వారికి అవగాహన కల్పిస్తూ వాళ్ల చేత చేతులు కడిగించడం జరిగింది చేతులు కడుక్కోకుండా భోజనం చేయటం వలన అనారోగ్య పాలవుతారంటూ వాళ్లకి అవగాహన కల్పిస్తూ చేతులు కడిగించడమైనది. ఈ కార్యక్రమంలో కె ఆదిలక్ష్మి అంగన్వాడీ టీచర్ మరియు నసింహ సుల్తానా అంగన్వాడి టీచర్. ఆయాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది

## నెట్‌ఫ్లిక్స్ నుంచి
## ఫ్రీ ప్లాన్.. ఇదీ అసలు వ్యూహం..!

ప్రముఖ స్ట్రీమింగ్ యాప్ నెట్‌ఫ్లిక్స్ తన సబ్ స్క్రైబర్ బేస్ పెంచుకునేందుకు ప్రయత్నిస్తోంది. అందులో భాగంగా ఫ్రీ ప్లాన్ తేవాలని భావిస్తున్నది. రూపాయి కూడా చెల్లించకుండా నెట్‌ఫ్లిక్స్ సబ్‌స్క్రైబర్‌గా చేరొచ్చు. కానీ కంటెంట్ చూడాలంటే యాడ్స్ కూడా వీక్షించాలి. సెలెక్టెడ్ మార్కెట్లలో నెట్‌ఫ్లిక్స్ ఈ ప్లాన్ తీసుకొస్తుందని బ్లూంబర్గ్ తెలిపింది. ఆసియాతోపాటు ఈయూ దేశాల్లో ఈ ఫ్రీ ప్లాన్ తేవాలని నెట్‌ఫ్లిక్స్ భావిస్తుందని సమాచారం. ఉచితంగా టీవీ చానెల్స్ ప్రసారమవుతున్న దేశాల్లో ఈ ప్లాన్ అమలు చేయాలని నెట్‌ఫ్లిక్స్ యోచిస్తున్నదని పేర్కొన్నా బ్లూంబర్గ్ ఆ వివరాలు తెలుపలేదు. కెన్యాలో ప్రయోగాత్మకంగా పరీక్షించినా తదుపరి నిలిపేసింది. ఈ ప్లాన్ అమెరికాలో అమలు చేసే ఉద్దేశమే లేదని స్పష్టం చేసింది. డబ్బు చెల్లించి కంటెంట్ చూడలేని వారిని యాడ్స్‌తో కూడిన ఫ్రీ ప్లాన్ ద్వారా చేరువ కావాలని నెట్‌ఫ్లిక్స్ భావిస్తోంది. తద్వారా నెట్‌ఫ్లిక్స్ తన ఆదాయం పెంచుకునేందుకు వీలు కలుగుతుందని తెలుస్తోంది.

# కిర్రాక్ ఐపీవో షో

### జనవరి మొదలు పబ్లిక్ ఇష్యూకు 37 సంస్థలు
### 32,000 కోట్ల సమీకరణ
### 17 ఏండ్లలో ఇదే అత్యుత్తమ రికార్డు

ముంబై, జూన్ 24: ఈ ఏడాది సెకండరీ మార్కెటే కాదు.. ప్రైమరీ మార్కెట్ కూడా దుమ్మురేపింది. బీఎస్ఈ ప్రధాన సూచీ సెన్సెక్స్, ఎన్ఎస్ఈ సూచీ నిఫ్టీలు సరికొత్త స్థాయిల్లో కదలాడుతున్నాయి. మరోవైపు స్టాక్ మార్కెట్లలోకి రికార్డు స్థాయిలో ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్లు (ఐపీవో) వచ్చేస్తున్నాయి. ఎంతలా అంటే గడిచిన 17 ఏండ్లలో ఇదే అత్యుత్తమ ప్రథమార్ధం (జనవరి-జూన్)గా నిలిచింది. ఈ ఏడాది జనవరి మొదలు ఇప్పటిదాకా 37 సంస్థలు పబ్లిక్ ఇష్యూకు వచ్చాయి. ఇందులో కో-వర్కింగ్ స్పేస్, ఫర్నీచర్ రిటైలింగ్, ఆన్‌లైన్ టికెట్ బుకింగ్ వంటి కంపెనీలూ ఉండటం విశేషం. ఇవన్నీ కలిసి దాదాపు రూ.32,000 కోట్ల నిధులను సమీకరించడం గమనార్హం. ఈ వారంలోనే మూడు ఐపీవోలు ముగిశాయి.

**2007 తర్వాత..**

2007 ప్రథమార్ధంలో గరిష్ఠంగా 54 సంస్థలు దేశీయ స్టాక్ మార్కెట్లలోకి ఐపీవోల ద్వారా ప్రవేశించాయి. నాడు అవి సమీకరించిన నిధులు రూ.20,833 కోట్లు. మళ్లీ ఆ తర్వాత ఇప్పుడే ఆ స్థాయిలో కంపెనీలు ఈక్విటీ మార్కెట్లలోకి వచ్చాయి. అయితే 2022 జనవరి-జూన్‌లో 16 సంస్థలే వచ్చినా రూ.40,311 కోట్ల నిధుల సమీకరణ జరిగింది. ప్రభుత్వ జీవిత బీమా దిగ్గజం ఎల్ఐసీ ఐపీవో కలిసొచ్చింది. ఈ ఒక్క పబ్లిక్ ఇష్యూ విలువే రూ.21,000 కోట్లు. ఇది గనుక లేకపోతే ఐపీవో మార్కెట్‌లో 6 నెలల్లో సమీకరించిన నిధులపరంగా ఈ ఏడాదే అత్యుత్తమం. ఇక గత ఏడాది ప్రథమార్ధంతో పోల్చితే ఈ ఏడాది ఫండింగ్ నాలుగు రెట్లు ఎగిసింది. దేశ, విదేశీ మదుపరుల మద్దతే ఇందుకు కారణం. స్టాక్ మార్కెట్ల రికార్డు లాభాలూ కారణమే. ఈ లాభాలకు ఆకర్షితులయ్యే మరిన్ని సంస్థలు ఐపీవోలకు సిద్ధమైనట్టు మార్కెట్ నిపుణులు తాజా ట్రెండ్‌ను విశ్లేషిస్తున్నారు. పైగా గతంలో పార్లమెంట్ ఎన్నికలు జరిగిన ఏ ఏడాది ప్రథమార్ధంలోనూ ఈసారి నమోదైనదాంట్లో నాల్గో వంతు కూడా పబ్లిక్ ఇష్యూలు, నిధుల సమీకరణ జరుగలేదు. హ్యుందాయ్ ఇండియా, స్విగ్గీ, ఓలా తదితర ప్రముఖ సంస్థలన్నీ ఐపీవోలకు క్యూ కట్టాయి. ఇందులో హ్యుందాయ్ పబ్లిక్ ఇష్యూ దేశ స్టాక్ మార్కెట్ల చరిత్రలోనే అతిపెద్దది కానుండటం గమనార్హం. ప్రస్తుతం ఎల్ఐసీ పేరిట ఉన్న భారీ ఐపీవో రికార్డూ చెరిగిపోనున్నది. అయితే వచ్చే నెల రాబోయే కేంద్ర బడ్జెట్.. ఐపీవోల దూకుడుకు కాస్త బ్రేకులు వేయవచ్చున్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఈ ఏడాదిలో ఇప్పటిదాకా సెన్సెక్స్ 6.8 శాతం, నిఫ్టీ 8.1 శాతం పుంజుకున్నాయి. ఇక 20




శాతానికిపైగా నిఫ్టీ మిడ్‌క్యాప్ 100, 20.5 శాతం మేర స్మాల్‌క్యాప్ 100 పెరిగాయి. స్టాక్ మార్కెట్లలో కొత్తగా లిస్టింగ్గైన కంపెనీలూ.. మదుపరులకు ఆకర్షణీయ రాబడులనే అందిస్తున్నాయి. బీఎస్ఈ ఐపీవో సూచీ ఈ ఏడాది 21.8 శాతం ఎగబాకింది. నిధుల సమీకరణలో ఆర్థిక రంగ సంస్థలదే నాల్గో వంతు (రూ.7,879 కోట్లు) వాటాగా ఉన్నది.

**దేశీయ సంస్థలు, కుటుంబ వ్యాపారస్తులు, అపర కుబేరుల (హెచ్ఎన్ఐ) వద్ద కావాల్సినంత నగదు నిల్వలున్నాయి. దీంతో పబ్లిక్ ఇష్యూలకు విశేష ఆదరణ లభిస్తున్నది. దీన్నిచూసి మరిన్ని సంస్థలు ఐపీవోలకు క్యూ కడుతున్నాయి. ఈ ఏడాది ఇలాగే సాగితే సరికొత్త రికార్డులు ఖాయం.**

**-చిరాగ్ నేగంది, జేఎం ఫైనాన్షియల్ ఎండీ**